# సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్

## ఇ - చలాన్ వ్యవస్థ

### తరచుగా అడిగే ప్రశ్నలు

**1. ట్రాఫిక్ e – చలానా అంటే ఏమిటి?**

జ. ఏ వ్యక్తియైనా మోటారు వాహనాలను నడిపిస్తూ ఏవైనా ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తే, ట్రాఫిక్ పోలీసులు ఆ బండిని ఆపకుండా ఆ ఉల్లంఘనలను మాత్రమే చిత్రీకరించి తమ సాఫ్ట్ వేరులో ఆ బండి మీద ట్రాఫిక్ ఉల్లంఘన కేసును నమోదు చేస్తారు/ దండన విధిస్తూ చలానా నమోదు చేస్తారు. భౌతికంగా కాకుండా ఎలెక్ట్రానిక్ సాంకేతికతను వాడుతూ నమోదు చేసే ట్రాఫిక్ ఉల్లంఘన కేసులను సామాన్యంగా "ఇ-చలానా" అని పిలుస్తారు.

**2 . నా వాహనం పై ఉన్న ట్రాఫిక్ ఇ-చలానాలను ఎలా చూసుకోవచ్చు?**

జ. ఇంటర్నెట్ లో https://echallan.tspolice.gov.in/publicview/ లింక్ ద్వారా లేదా గూగల్ లో **Telangana State Police Integrated echallan System** అని సెర్చ్ చేస్తే తెలంగాణ స్టేట్ పోలీస్ ఇంటిగ్రేటెడ్ ఇ చలాన్ సిస్టం అనే వెబ్ సైట్ ఓపెన్ అవుతుంది, అందులో మీ వాహన సంఖ్య నమోదు చేయడం ద్వారా మీ వాహనాల మీద ఉన్న ట్రాఫిక్ చలానాలని చూసుకోవచ్చు.

3. **నా వాహనం పై ఉన్న ఇ-చలానాలను ఎలా చెల్లించాలి?**

జ . మీ దగ్గరలో ఉన్న e - సేవ, TS ONLINE కేంద్రం లో నగదు చెల్లింపు ద్వారా లేదా https://echallan.tspolice.gov.in/publicview/ సైట్ లోని క్రిందన గల NET BANKING, PayTM , T – వాలెట్, M వాలెట్ , జియో మనీ ఆన్ లైన్ విధానాల ద్వారా చెల్లించవచ్చు.

**4. ఆన్‌లైన్ ద్వారా ఇ-చలానాలు చెల్లించినప్పుడు నా అకౌంట్ లోని డబ్బు తీసివేయబడినది కానీ ఇ-చలానా ఇంకా చూపిస్తుంది. ఏం చేయాలి?**

జ . అప్పుడు మీ వాహన సంఖ్య మరియు ఇ-చలానాలకి సంబంధించిన లావాదేవీల (ట్రాన్సాక్షన్) వివరములను మా ఇ-మెయిల్ echallancybhelpdesk@gmail.com కి పంపండి. మేము పరిశీలించి తగు చర్య తీసుకొని మీకు తెలియజేస్తాము.

**5. నా వాహనం పై ఉన్న ఇ-చలానా గురించి ఏదైనా సందేహం ఉంటే ఎలా తెలపాలి?**

జ . సైబరాబాద్ ప్రదేశం లో విధించిన ఇ-చలానాల గురించి సందేహాలు, ప్రశ్నలు ఉంటే మా ఫోన్ నెంబర్ 040-27853416 కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు లేదా https://echallan.tspolice.gov.in/publicview/ లో ఉన్న "Report Us" అనే ఆప్షన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు.

**6. నా వాహన నెంబర్ ప్లేట్ తో వేరే వాహనం తిరుగుతున్నట్లైతే ఎలా ఫిర్యాదు చేయాలి?**

జ . https://echallan.tspolice.gov.in/publicview ఇ లింక్ ద్వారా మా వెబ్ సైట్ నకు వెళ్లి Complaints అనే బటన్ ని క్లిక్ చేసి తర్వాత Fake Number Plate అనే లింక్ ను క్లిక్ చేసి మీరు ఫిర్యాదు చేయవచ్చు. మీరు నమోదు చేసిన ఫిర్యాదు ని మా software లో అప్డేట్ చేసి ట్రాఫిక్ పోలీస్ అధికారులు వారి రోజు వారి వాహన తనిఖీలలో అలాంటి వాహనాలను గుర్తించి వాటి పై చట్ట పరమైన చర్య తీసుకుంటారు. కానీ మీరు మాత్రం మీ వాహనం యొక్క నెంబర్ ను వేరే ఎవరో వారి వాహనాలకు మోసపూరితంగా పెట్టుకొని తిరుగుతూ ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించినప్పుడు నమోదైన ఇ- **చలానా**లను చెల్లించ వద్దు.

**7. నా వాహనాన్ని అమ్మివేసాను, కానీ కొనుగోలు చేసిన వ్యక్తి దానిని అయన పేరు పై బదిలీ చేయించుకోలేదు. కాబట్టి ఆ వాహనం నమోదు అవుతున్న ఇ చలానాలు నాకే వస్తున్నాయి. ఎం చేయాలి?**

జ . మీ వాహనాన్ని ఎవరికైన అమ్మిన తర్వాత కొనుగోలుదారుడి పేరు పై బదిలీ చేసే బాధ్యత మీదే. అలా చేయకపోతే మీకు భవిష్యత్తు లో అనేక రకాల సమస్యలు ఎదురవుతాయి. మీరు https://echallan.tspolice.gov.in/publicview/ లో గల కంప్లైంట్స్ లో Sold Out Vehicle అనే విభాగం లో ఫిర్యాదు ను నమోదు చేస్తే ఆ వాహనాన్ని మా ట్రాఫిక్ పోలీస్ అధికారులు వారి రోజు వారీ వాహన తనిఖీలలో గుర్తించి దాని పై చట్ట పరమైన చర్య తీసుకుంటారు.

**7. మా వాహనం పై పడిన ఇ-చలానాల వివరాలు మా ఫోన్ నెంబర్ కి రావడం లేదు. ఎం చేయాలి?**

జ. మీ వాహన రిజిస్ట్రేషన్ చేయించుకునేటప్పుడు విధిగా మీ ఫోన్ నెంబర్ ను RTA Database లో నమోదు చేసుకోవాలి లేని యెడల మీ వాహనానికి సంబంధించిన ముఖ్యమైన వివరములు మీకు అందవు. నమోదు చేసుకున్నప్పుడు ఉన్న ఫోన్ నెంబర్ ఇప్పుడు పని చేయకపోతే మీరు https://echallan.tspolice.gov.in/publicview/ లో గల Register అనే విభాగం లో మీ వివరాలు నమోదు చేయడం ద్వారా ఇ-చలానాల యొక్క సమాచారాన్ని మీరు మీ ఫోన్ లోనే SMS ద్వారా పొందవచ్చు.

**8. ఇ-చలానా పడిన ఎన్ని రోజులలో చెల్లించాలి?**

జ . ఇ-చలానా పడిన 7 రోజులలో చెల్లించాలి. 7 రోజులలో చెల్లించకపోతే ట్రాఫిక్ అధికారుల తనిఖీ లలో ఎక్కువ ఇ-చలానాలు పెండింగ్ ఉంటే వాహనం జప్తు చేయబడి ఉల్లంఘనల పైన కోర్టులో చార్జిషీట్ వేయబడును.

**9. ట్రాఫిక్ పోలీసులు ఇ- చలానాలను ఏ రోడ్డులలో ఏ ఏ ప్రదేశాలలో వేస్తారు?**

జ. ట్రాఫిక్ పోలీసులు ఏ సార్వజనిక రోడ్డు/ ప్రదేశం లో నైనా తిరుగుతున్న వాహనాలకు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే ఇ-చలానాలను నమోదు చేస్తారు. ముఖ్య రోడ్డులు, కాలనీ రోడ్డులు మరియు గ్రామీణ ప్రాంత రోడ్డు లు అన్ని చోట్ల కూడా ఇ-చలానాలను ట్రాఫిక్ పోలీసులు నమోదు చేయవచ్చు.

**10. ఇ-చలానాలను కేవలం పగటి పూట మాత్రమే నమోదు చేస్తారా లేదా రాత్రి కూడా నమోదు చేస్తారా?**

జ. ట్రాఫిక్ పోలీసులు ఇ-చలానాలను రోజు 24 గంటలు కూడా రాత్రి, పగలు అనే తేడా లేకుండా నమోదు చేయవచ్చు.

**11. మీ కెమెరాలకు కనిపించకుండా నెంబర్ ప్లేట్ లను దిద్దితే లేదా వేరే ఉపాయాలతో నెంబర్ దాచితే ఎలాంటి కేసు నమోదు చేస్తారు?**

జ. నెంబర్ ప్లేట్ ను సరైన క్రమంలో ఎల్లప్పుడూ పెట్టుకోవాల్సిన బాధ్యత వాహదారుడిదే. నెంబర్ ప్లేట్ లను చలానాల నుంచి తప్పించుకోడాని కోసం మార్చితే , దిద్దితే లేదా వేరే ఉపాయాలతో దాచితే అలాంటి వాహనాలను జప్తు చేసి అలాంటి వాహనదారులపై మోసం, ఫోర్జరీ, కుట్రల వంటి నేరాల క్రింద క్రిమినల్ కేసు నమోదు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకొనబడును .

**12. నా బండిని ఎవరో దొంగిలించినారు దాని మీద కేసు కూడా నమోదు అయినది కానీ ఆ బండి మీద చలానాలు నమోదు అయినట్టు నాకు SMS మరియు పోస్ట్ ద్వారా సమాచారం వస్తుంది ఎం చేయాలి?**

జ. మీ బండిని ఎవరైనా దొంగిలించినట్లైతే వెంటనే మీరు దొంగతనం జరిగిన ప్రదేశం యొక్క పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేసి దొంగతనం క్రింద కేసు నమోదు చేపించి FIR (ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్) ను పొందగలరు. తర్వాత ఎప్పుడైనా అదే బండి మీద ట్రాఫిక్ చలానా నమోదు అయినట్లు మీకు సమాచారం వస్తే వెంటనే మా వెబ్ సైట్ https://echallan.tspolice.gov.in/publicview/ లోకి వెళ్లి మీ బండి మీద నమోదయిన చలానాను ఎంపిక చేసుకొని "Report Us " లింక్ ద్వారా Theft Vehicle విభాగం లో మొత్తం సమాచారాన్ని అందజేయ వచ్చు లేదా సైబరాబాద్ ప్రదేశానికి సంబందించిన చలానాల గురించి ఈ సమస్య ఉన్నప్పుడు మాకు నేరుగా ఇ - మెయిల్ (echallancybhelpdesk@gmail.com)ద్వారా కూడా సమాచారం అందజేయవచ్చు. అట్లా మీరు అందించిన సమాచారం మేరకు మా ట్రాఫిక్ పోలీస్ అధికారులు వారి రోజు వారీ వాహన తనిఖీలలో అలాంటి వాహనాలను గుర్తించి వాటి పై చట్ట పరమైన చర్య తీసుకుంటారు. కానీ మీరు మాత్రం అలా దొంగలించబడిన మీ వాహనం పై నమోదైన ఇ- చలనాలను చెల్లించ వద్దు.

**13. నేను నా బండి మీద వెళుతున్నప్పుడు ఒకే ప్రయాణం లో, ఒకటే ఉల్లంఘనపై ఒకటి కన్నా ఎక్కువ చలానాలు ఉంటే ఎం చేయాలి?**

జ. మీరు https://echallan.tspolice.gov.in/publicview/ లోకి వెళ్లి మీ బండి మీద నమోదయిన చలానాను ఎంపిక చేసుకొని "Report Us " లింక్ ద్వారా "Double challan " బటన్ ని నొక్కి ఫిర్యాదు నమోదు చేస్తే మేము ఆ సమాచారాన్ని పరిగణించి, పరిష్కరించి మీకు తెలియచేస్తాము.

**14. నా బండి నెంబర్ పై గల చలానా వేరే బండి ఫోటోతో జతపర్చబడినది మరియు ఉల్లంఘన జరిగిన రోజున నా బండి బయటకు తిప్పలేదు. నా బండి పై వచ్చిన చలానా గురించి ఎం చేయాలి?**

జ. మానవ సహజ తప్పిదాల వలన కొన్నిసార్లు ఇలా జరగవచ్చు. కానీ మీరు మాత్రం అలా నమోదైన ఇ- చలానాలను చెల్లించ వద్దు. మీరు https://echallan.tspolice.gov.in/publicview/ లోకి వెళ్లి మీ బండి మీద నమోదయిన తప్పుడు చలానాను ఎంపిక చేసుకొని "Report Us " లింక్ ద్వారా "Manual Error " బటన్ ని నొక్కి ఫిర్యాదు నమోదు చేస్తే మేము ఆ సమాచారాన్ని పరిగణించి బండి యొక్క మోడల్ మరియు మేక్ ని బట్టి ఆ ఉల్లంఘనలను సరి అయిన బండి నెంబర్ పైకి బదిలీ చేస్తాం.

**15. ఒకటే రోజు ఓవర్ స్పీడ్ వెళ్లినందుకు రెండు లేదా అంతకంటే ఎక్కువ చలానాలు వచ్చాయి. ఎం చేయాలి?**

జ. పరిమితి కి మించిన వేగంతో వెళ్లడం ప్రమాదకరం. ఒక ప్రయాణంలో ఒకటి కంటే ఎక్కువ ఓవర్ స్పీడ్ చలానాలు వస్తే మా వెబ్ సైట్ https://echallan.tspolice.gov.in/publicview/ లోకి వెళ్లి మీ బండి మీద నమోదయిన చలానాను ఎంపిక చేసుకొని "Report Us " లింక్ ద్వారా ఫిర్యాదు చేయండి. మేము అట్టి చలానాను పరిశీలించి తాను చర్య తీసుకోని మీకు తెలియపరుస్తాము. . అలా కాకుండా ఒక్క రోజులోనే వేరే వేరే ప్రయాణాలలో రెండు లేదా అంతకంటే ఎక్కువ చలానాలు వస్తే మీరు తప్పకుండా అన్ని చలానాలను చెల్లించాల్సి ఉంటుంది.

**16. ఏ విధమైన ఉల్లంఘనలపై ఇ- చలానాలను నమోదు చేయవచ్చు ?**

జ. మోటార్ వాహనాల చట్టం 1988, కేంద్ర మోటారు వాహనాల నియమాలు 1989 , తెలంగాణ మోటారు వాహనాల చట్టం, తెలంగాణ మోటారు వాహనాల నియమాలు , మోటారు వాహనాల డ్రైవింగ్ నిబంధనలు 2017 మరియు ఇతర నిబంధనలలో ప్రస్తావించబడిన ప్రతి ఉల్లంఘనపై చలానాలను నమోదు చేయవచ్చు. మద్యం సేవించి వాహనం నడిపినప్పుడు, పత్రాలు లేకుండా నడిపినప్పుడు మరియు లైసెన్స్ లేకుండా వాహనం నడిపినప్పుడు మాత్రం భౌతికంగా పరిశీలించాల్సి ఉంటుంది కావున ఆ ఉల్లంఘనలపై ఇ- చలానాలు కాకుండా స్పాట్ చలానాలను నమోదు చేయడం జరుగుతుంది.

**17. నేను అత్యవసర పని మీద వెళుతున్నప్పుడు అనవసరంగా ట్రాఫిక్ పోలీసులు గుడ్డిగా ఫోటోలు తీస్తారు. అప్పుడు అక్కడే వారిని ప్రశ్నించి నా ఫోటో క్యాన్సల్ చేయించుకోవచ్చా?**

**జ. ఇ- చలానాలకు సాక్ష్యం ఉంటుంది కావున మీ వాహనాలపై తప్పుడు కేసు లు నమోదు చేయలేము. ఏ కారణం ఉన్న కూడా ట్రాఫిక్ నియమాలను పాటించాల్సిన బాధ్యత వాహనదారులకు ఉంటుంది. కొన్ని సార్లు మైమరచి మీరు ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించి ఉండవచ్చు. ఏ ట్రాఫిక్ ఉల్లంఘనపైనా అయినా కూడా విధులలో ఉన్న ట్రాఫిక్ సిబ్బందికి తమ కెమెరాలలో ఫోటోలు / వీడియోలను తీసే అధికారం ఉంటుంది. అలా చిత్రీకరించిన సాక్ష్యం మీద నమోదైన ఇ చలానా గురించి ఏదైనా సందేహం/ ప్రశ్న ఉంటే ఆన్ లైన్ లో https://echallan.tspolice.gov.in/పుబ్లిక్వ్యూ పైన పేర్కొన్న విధంగా ఫిర్యాదు చేయాలి కానీ విధులలో ఉన్న ట్రాఫిక్ సిబ్బందితో వాదించడం లేదా వారిపై దురుసుగా ప్రవర్తించడం లేదా వారి పై బల ప్రయోగం చేయకూడదు. అలా ట్రాఫిక్ పోలీస్ విధులకు ఆటంకం కలిగిస్తే ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్ 186 , 353 ప్రకారం క్రిమినల్ కేసు నమోదు చేయబడి చట్ట పరంగా చర్య తీసుకోబడును.**

కొన్ని ముఖ్య సూచనలు:

- ప్రతి రోజూ మీ బండి మీద ఉన్న చలానాలను మా వెబ్ సైట్ లో పరిశీలించుకోండి.
- ఏవైనా సమస్యలు, సందేహాలు, ప్రశ్నలు ఉంటే మాకు ఫిర్యాదు చేయండి .
- ఇ- చలానాలతో జతపర్చిన ఉల్లంఘన సాక్ష్యాలను కూడా పరిశీలించుకొని అలాంటి ఉల్లంఘనలను తిరిగి చేయకండి.